

మున్సిపల్ చైర్మన్‌కు సత్యసాయి చిత్ర పటాన్ని బహూకరిస్తున్న సత్యసాయి ట్రస్టు సభ్యులు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

మహబూబాబాద్, జనవరి 28 : జిల్లా కేంద్రం శివారు ఈదులపూసపల్లి రోడ్డులోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మూడు రోజులుగా దేవతామూర్తుల కల్యాణోత్సవాలు విజయవంతంగా జరిగాయి. ఆదివారం శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రభాత సేవ, వేదపారాయణం, నూరి నారాయణమూర్తి ఉపన్యాసం అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు గోవర్ధనగిరి, సాయి మందిర ట్రస్టు చైర్మన్ వందన కమల్‌కుమార్, సత్యసాయి జిల్లా సమన్వయ కర్త మాధవరపు ప్రదీప్, ఇమ్మడి రవికుమార్, చంద్రప్రకాశ్, విద్యాసాగర్, నాగేశ్వర్‌రావు, పులిమాటి ఫణికుమార్, ప్రమోద్, మాధవరపు భాస్కర్, భవిరిశెట్టి నారాయణరావు, చౌడవరపు సుజాత, సాయిలత, అరుణ, శ్రీకల, 2వేల మంది పట్టణ వాసులు పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి సత్యసాయి ట్రస్టు సభ్యులు సన్మానించారు.



సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోతు స్వాతి**, W/o: రాంప్రసాద్, **వయస్సు :** 26సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** లచ్చాతండ, ధర్మారం, మండలం మరిపెడ, జిల్లా : మహబూబాబాద్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

గ్రామపంచాయితి లచ్య తండ(ధర్మారం), మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్టారు, వరంగల్, సబ్ రిజిస్టార్,మహబూబాబాద్ వారి పరిధిలో గల లచ్య తండ (ధర్మారం) గ్రామపంచాయితీలోని డోర్ నెం. 9-14/1(Assessment No.451)గా గల RCC కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణము :1134.37 చ॥పీట్లు, **డాక్యుమెంట్ నెం. 14385/2023**,మరియు గృహముతో సహ స్థల వైశ్యాం: 988.37 చ॥గ॥ సమము 924.72 చ॥మీ॥ లు Location Lachya thanda గల స్థలముకు హద్దులు: **తూర్పు**:P.W.D. రోడ్డు, **పడమర**: గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము** : గుగులోత్ రంజీ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ములుగు జిల్లా, ములుగు మండలం, ములుగు గ్రామం వద్ద వ్యవసాయ భూమి ఎ. 1.00 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 209/బి యొక్క దీని **సరిహద్దులు:** తూర్పు: అజ్మీరా భుంజి గారి వ్యవసాయ భూమి, పడమర: నంద నాయకుడు గారి వ్యవసాయ భూమి, ఉత్తరం: కోయిల సాంబయ్య గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి, మరియు ములుగు జిల్లా, ములుగు మండలం, పల్సపల్లి గ్రామం వద్ద గల 180 చ.గజాల విస్తీర్ణంలో గల ఇల్లు ఇ.నెం. 13-138 మరియు **సరిహద్దులు:** తూర్పు: భుజగంట్ల మొగిలి గారి ఇల్లు, పడమర: కొనుపుల సమ్మయ్య గారి ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: బంధ కుమారస్వామి గారి ఇల్లు. పైన తెల్పిన 2 ఆస్తులు మరణించిన తోట రాధమ్మ వారసులు (ఆగ్రేట్స్) అయిన నాక్లయింటు వేలుపుల లక్ష్మి మరియు ఆమె ఇతర కుటుంబ సభ్యులకు చెందినవి. దీనికి సంబంధించి పాట్టిషన్ మరియు విడిస్పాదీనత కొరకు ఒక సివిల్ దావాను గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎట్ ములుగు ఫైలుపై O.S.No. 95/2023 ప్రకారం ఫైలు చేయబడింది మరియు అది పెండింగ్‌లో ఉంది. విషయం అనగా పై సదరు O.S.No. 95/2023 యొక్క సూట్ షెడ్యూల్ ఆస్తులు ఐటం నం.1 మరియు ఐటం నం.2 అయిన పై సదరు వ్యవసాయ భూమి మరియు ఇంటి ఆస్తికి సంబంధించి ఏ విధమైన అమ్మకం లావాదేవీ/ఒప్పందం అనుమతించబడదు అని సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. ఏమేని అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే, అది వారి స్వంత నష్టపూచీ అవుతుంది మరియు సదరు లావాదేవీలు న్యాయస్థానంలో చెల్లనివిగా పరిగణించబడతాయి. అందువల్ల ఈ ప్రకటన

సం/- **మహమ్మద్ అజామ్, అనీస్ ఫాతిమా, M.K. తన్వీరుద్దీన్**, అడ్వకేట్స్

ఇం.నం. 11-23-1419/1, దేశాయిపేట్ రోడ్, వరంగల్, సెల్: 8801177977

పసుపునకు యమ డిమాండ్

- వచ్చే నెలలో చేతికందనున్న పంట
- క్వింటాలుకు రూ.12వేల వరకు పలుకుతున్న ధరలు
- ఇదే ధరలుంటే లాభపడుతామంటున్న రైతులు
- జిల్లాలో 374 ఎకరాల్లో పంట సాగు



నర్సింహులపేటలో డ్రిప్ పద్ధతిలో సాగవుతున్న పసుపు

నర్సింహులపేట, జనవరి 28 : అంతర్జాతీయంగా పసుపునకు డిమాండ్ ఉండడంతో పసుపు రైతుల పంట పండుతున్నది. అధిక ధర లు పలుకుతుండడంతో సంతోషపడుతున్నారు. రైతుల వద్ద ప్రస్తుతం పసుపు నిల్వలు తక్కువగా ఉండడంతో వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. సీజన్‌లో నామమాత్రపు ధరకు అమ్ముకున్న రైతులు భారీగా నష్టపోగా, నిల్వ ఉంచుకున్న రైతులకు మాత్రం గిట్టుబాటు ధర వస్తున్నది. ప్రస్తుతం ధరలు పెరగడం, ఫిబ్రవరిలో కొత్త పసుపు మార్కెట్‌లోకి రానుండడంతో ఇదే రేటు ఉంటే తమకు లాభం జరుగుతుందని రైతులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పసుపునకు భారీగా ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో కేసముద్రం, నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల పరిధిలో రైతు లు ఎక్కువగా పసుపు పంటను సాగు చేస్తున్నా రు. ధర ఉన్నా.. లేకున్నా ఏటా ఇక్కడి రైతులు పసుపు పంటనే సాగు చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా 374 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో రైతులు పసుపు పంటను సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జనవరి, ఫిబ్రవరి నెల పసుపును తీసి, ప్రాసెసింగ్ చేసి, అదే నెలలో మార్కెట్‌కు తీసుకురానున్నారు. ప్రస్తుతం పసుపునకు భారీగా డిమాండ్ ఉండడంతో రైతులకు కలిసిరానుంది. కాడి రకం పసుపునకు క్వింటాలుకు రూ.11వేల నుంచి రూ.12వేల వరకు ఉంది. పాత పసుపు కావడం వల్ల ఎక్కువ ధర కు కొంటున్నారు. గోళా రకం పసుపునకు క్వింటాలు రూ.10 నుంచి రూ.11వేలు, చూరా రకం పసుపు క్వింటాలుకు రూ.9వేల నుంచి రూ.10వేల ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

ఎకరాకు 50 వేల వరకు ఖర్చు..

రైతులు పండించిన పసుపును జనవరి నుంచి జూన్ వరకు మార్కెట్‌కు తీసుకొస్తారు. ఆ సమయంలో ప్రతి సంవత్సరం ధర తగ్గుతున్నది. సరాసరి క్వింటాలుకు రూ.5 వేల నుంచి రూ.7వేల వరకు మాత్రమే ధర పలుకుతుంది. అయితే పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టి, గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారు. ఎకరాకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ధర తగ్గడం వల్ల నష్టపోతున్నారు. గడిచిన కొన్నేళ్లుగా పసుపు రైతులకు ధర కలిసిరావడం లేదు. గత సంవత్సర జూన్ నెల ధరలు పెరుగుతున్నాయి. గత జూన్‌లో క్వింటాలుకు రూ.9వేల అమ్ముగా, ప్రస్తుతం రూ.12 వేలకు చేరింది.

374 ఎకరాల్లో సాగు..

జిల్లాలో ఈ సారి 374 ఎకరాల్లో రైతులు పసుపు పంటను సాగు చేశారు. వీరంతా జనవరి నుంచి పసుపును తవ్వకాలు చేసి, ఉడికించి ఆరబోసి మార్కెట్‌కు తీసుకురానున్నారు. ఇప్పుడున్న రేటు ఉంటే లాభ పడుతామని రైతులు భావిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పసుపునకు డిమాండ్ ఉండడం వల్ల రేటును తగ్గకుండా ప్రభుత్వం చూడాలని కోరుతున్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా పసుపునకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇవ్వడం కూడా తమకు కలిసొస్తుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పసుపుబోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ధరలు పెరుగుతాయని రైతులు గంపెడాశలతో ఉన్నారు.

ఇదే ధర ఉంటే లాభపడుతం..

కొన్నేళ్లుగా పసుపు పంట సాగు చేస్తున్న. ధర ఉన్నా లేకున్నా ఏటా రెండు ఎకరాల్లో పసుపు వేస్త. ఈ ఏడాది ధరలు పెరిగినయి. పంట చేతికొచ్చే సమయంలో ఇవే ధరలు పసుపు రైతులకు లాభాల పంట పండినట్లే. ధర ఇలానే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-కూల్ల యాకయ్య, పసుపు రైతు

విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడిగా నాగరాజు

కేసముద్రం, జనవరి 28: విశ్వహిందూ పరిషత్ కేసముద్రం మండల అధ్యక్షుడిగా బాణాల నాగరాజును ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామ మందిరంలో జరిగిన సమావేశంలో మానుకోట జిల్లా కార్యవాహ పింగిళి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామాల్లో అక్షింతల వితరణ, దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు చేపట్టి విజవయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉమేశ్, కోశాధికారిగా అల్లం నిరంజన్, సహాయ కార్యదర్శిగా శ్రీరాం సంతోష్, సభ్యులుగా బానోత్ మోహన్, ముక్క సందీప్, గుగులోత్ వీరన్న, బాల్‌మోహన్, గాదె శ్రీనివాస్, దొమ్మటి దేవేందర్, కొనకటి మహేందర్, హరిదాస్ వేణు, రాము, అంబాల భాస్కర్ పాల్గొన్నారు.

నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జనవరి 28 : రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం మున్సిపాలిటీలోని సర్వేపల్లి వీధి నుంచి పత్తిపాక రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజలు, ప్రయాణికులకు ఇ బ్బంది కలుగకుండా మున్సిపాలిటీలో రోడ్ల నిర్మాణం చేపడుతున్న ట్లు చెప్పారు. ప్రతి వార్డులో రోడ్లు, వరద కాల్వ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు ని ర్మించే సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ డ్యామేజ్ కాకుండా చూసుకోవాలన్నారు. మరమ్మతులుంటే వెంటనే చేపట్టి నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని ఆదేశించారు. చైర్మన్ వెంట నీరజారవికుమార్, ఏఈ సురేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

వీఏవోల జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా రమ

మహబూబాబాద్, జనవరి 28 : వీఏవోల జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా రమ నియామకమయ్యారు. ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నేతృత్వంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలిగా నీలం కృష్ణవేణి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మౌనిక, కోశాధికారిగా ఆకుల వసంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సర్పంచ్ బన్సీలాల్ దంపతులను సన్మానిస్తున్న జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ ,వివిధ పార్టీ నాయకులు

గ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ కృషి

గార్ల, జనవరి 28: గార్ల మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ కృషి చేసినట్లు జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా సర్పంచ్‌గా పని చేసి రూ.కోటి 79లక్షలతో గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు సర్పంచ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఎస్సై జీనత్ కుమార్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, కందుకూరి శ్రీనివాస్, రామారావు, సక్రు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కొత్తగూడ, జనవరి 27 : మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఇటీవల షార్ట్‌సర్క్యూట్‌తో బంగారు సమ్మయ్య ఇళ్లు దగ్ధమైంది. నర్సంపేట రోటరీక్లబ్, కోమట్లగూడెం కోదండరామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతడికి చేయూతనిచ్చారు. రూ.40వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్యకు ప్రతి ఒక్కరూ సాయం అందించాలని కోరారు. ఇళ్లు కాలిపోవడంతో సమ్మయ్య కుటుంబం రోడ్డున పడిందని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం రణధీర్, సంఘం నాయకులు సైప సురేశ్, ఇరుకు కోటేశ్వర్‌రావు, ఎం కనకయ్య, రాజేశ్, ప్రతాపని శ్రీ కాంత్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం, జనవరి 28 : మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. అంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా దాసరి అశోక్, స్రవంతి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, డాక్టర్ కటకం చంద్రశేఖర్, ఎర్నం శ్రీరాములు, మారం సమ్మిరెడ్డి, చింత కరుణాకర్, కొడకండ్ల ప్రభాకర్, మడిపెద్ద వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక డంపు మాయం

ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్న కూలీలు

నర్సింహులపేట, జనవరి 28: తహసీల్దార్ వివేక్ ఆధ్వర్యంలో ఈనెల 27న మండలంలోని పలు గ్రామాల్లో దాడులు చేసి సీజ్ చేసిన ఇసుక డంపులు మాయమయ్యాయి. 27న జయపురం గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవస్థానం చెరువు కట్ట వద్ద తహసీల్దార్ వివేక్, ఆర్ఐ సైదులు ఇసుక డంపును సీజ్ చేశారు. కొమ్ములవంచ, బొజ్జన్నపేట, నర్సింహులపేట, జయపురంలోని రెండు ఇసుక డంపులను సీజ్ చేసి వేలం వేశారు. కానీ దేవుడు చెరువు కట్ట దగ్గర సీజ్ చేసిన ఇసుక డంపు ను వేలం వేయకుండా వదిలివేయడంతో ఆదివారం ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించడంతో రెవెన్యూ అధికారుల తీరుపై మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సీజ్ చేసినట్లు చూపిన ఇసుకను మాయమవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంచె చేను మేసిన చందగా, అధికారుల తీరు ఉందని మండిపడుతున్నారు.

దేవాలయ కమిటీ చైర్మన్‌గా రమేశ్

రమేశ్‌కు నియామక పత్రాన్ని ఇస్తున్న సభ్యులు

ఇనుగుర్తి, జనవరి 28 : మండలంలోని చిన్ననాగారం గ్రామ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గండు రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం దేవాలయ ప్రాంగణంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు సమావేశమై దేవాలయ కమిటీ చైర్మన్‌గా రమేశ్, గౌరవాధ్యక్షుడిగా సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, కార్యదర్శిగా చెడుపాక వెంకన్న, కోశాధికారిగా నాయిని మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బత్తిని యాదగిరి, బైరు రవి, దాసరి రాజయ్య, వైదుగుల కుమార్‌రెడ్డి, ఉడుత కొమురుమల్లు, సుధాకర్, ముత్యాల సంపత్, చంద్రమౌళి, భూక్యా బాలాజీ, బాలకృష్ణ, ఉప్పలయ్య, కొత్తపల్లి మహేశ్‌ను ఎంపిక చేశారు.

కాలనీలో కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభిస్తున్న శంతన్‌రామరాజు

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

మహబూబాబాద్, జనవరి 28 : మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంతన్‌రామజు అన్నారు. ఆదివారం శంతన్‌రామరాజు అతడి భార్య పుట్టిన రోజు సందర్భంగా 23వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో కుట్టు మిషన్ శిక్షణ, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో ఆదివారం జన్మించిన చిన్నారులకు నూతన దుస్తులు, గర్భిణులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రె చిట్టిబాబు, గుండెల రాజు, నారాయణసింగ్, సిరిపురం వీరన్న, పింద్రాల రామదాసు, సాగర్, చిట్టిమల్ల శ్రీమాన్, బండి శ్రీహరి, కోల సత్యం, వీరయ్య, కరాటే ఖాజా, నోముల తిరుపతిరెడ్డి, జానీ, రాము పాల్గొన్నారు.

మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి

కేసముద్రం, జనవరి 28 : మున్నూరుకాపులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి అన్నారు. మండలంలోని అమినాపురం గ్రామంలో ఎంకే కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన మున్నూరుకాపు 21వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్, కముటం స్వామి, శింగంశెట్టి ఏకాంతం, రావుల మురళి, దామరకొండ ప్రవీణ్‌కుమార్, యాదగిరి, సుందర వెంకన్న, మామిడి శోభన్, ముత్యాల శివకుమార్, పిన్ని రాము ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

క్యాలెండర్ ఆవిష్కరణ

గార్ల, జనవరి 28 : భవన నిర్మాణ కార్మికుల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం మండలకేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మౌలానా, జడ శ్రీను, వీరయ్య, లాలు, రవీందర్ ,వెంకన్న పాల్గొన్నారు.

నేడు ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్

కురవి, జనవరి 28 : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 29న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతి బసు తెలిపారు. కురవి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని, డైట్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చలో కలెక్టరేట్‌కు విద్యార్థులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి వీరేందర్, నాయకులు మహేశ్, నవీన్, ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.

తొర్రూరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

డోర్నకల్: మారెమ్మ గుడివద్ద ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

తొర్రూరు, జనవరి 28 : మండలంలోని చెర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (2001-2002 సంవత్సర విద్యార్థులు) ఘనంగా నిర్వహించారు. చెర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను సన్మానించారు. మృతి చెందిన గురువులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంకాళి బుచ్చయ్య, జినుగ మోహన్‌రెడ్డి, తండ ప్రభాకర్, కేశవరెడ్డి, బంధు నారాయణ, శ్యాంసుందర్, రామకృష్ణ సూరి, లక్ష్మీరెడ్డి, సుభాష్, కిషన్‌నాయక్, శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు డీ నాగయ్య, పీ యాకయ్య, ఎనమాల శ్రీ నివాస్, యాకూబ్ పాషా, కమలాకర్‌రెడ్డి, జానకీరాములు, ఎస్ శ్రీను, ధనుంజయ, మమత,రాంబాబు, వీరసేన పాల్గొన్నారు.

ఇనుగుర్తి : గురువులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు.

ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి: మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 2004-05 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేర్చిన గురువులను సన్మానించారు. పూర్వవిద్యార్థులు సీఐ బొమ్మెర బా లక్ష్మణ్, సింగర్ మధు, కొయ్యడి శ్రీధర్, నాయిని రాజు, సత్తూరి అశోక్, బీ సురేశ్, మట్టపల్లి అశోక్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : డీడీహెచ్ఎస్ (డోర్నకల్ డయోసిసన్ హైస్కూల్)లో 1994-95లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఖమ్మం రూరల్ మారె మ్మ గుడి వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు లింగంపల్లి శ్రీనివాస్, వసంత్, అనిల్, లక్ష్మీనారాయణ, భరత్, కృష్ణ, నరేశ్, రవి, వీణా పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌ను తరలిస్తే సహించం

- వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలి
- మంజూరైన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సైనిక్ స్కూల్ తరలింపుపై ప్రతిపాదన పత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 28 : కేంద్ర ప్రభుత్వం వరంగల్‌కు 2016లో మంజూరు చేసిన సైనిక్ స్కూల్‌ను తరలిస్తే సహించేది లేదని మాజీ మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దీనిని వెంటనే అడ్డుకోకుంటే ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలను ఇక్కడ కేటాయించిందని తెలిపారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వరంగల్‌కు వెటర్నరీ, అగ్రికల్చర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, సైనిక్ స్కూల్ తీసుకొచ్చానని గుర్తుచేశారు. హెల్త్ యూనివర్సిటీ కూడా తీసుకొచ్చామని, సైనిక్ స్కూల్ మాత్రమే ఇంకా ప్రారంభం కాలేదన్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక సైనిక్ స్కూల్‌ను మంజూరు చేస్తే నాటి సీఎం కేసీఆర్ దీనిని వరంగల్‌కు కేటాయించారని వివరించారు. ఇందుకోసం ధర్మసాగర్ మండలం ఎలుకుర్తిలో 49.32 ఎకరాల స్థలాన్ని గుర్తించామన్నారు. దీనిపై 2015 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వంతో కేం ద్ర రక్షణ శాఖకు అంగీకారం కుదుర్చుకొని ఒప్పందం చేసుకుందన్నారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రాష్ట్రానికి మరో సైనిక్ స్కూల్ కావాలని కేంద్ర మంత్రులను కోరినట్లు